
# అభివృద్ధి, సంక్షేమం కేసీఆర్‌కు రెండు కండ్లు



కొత్తపేటలో ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డికి అందజేస్తున్న గ్రామస్తులు

- కొత్తపేట, ఇటిక్యాల గ్రామస్తులకు భూపట్టాలు ఇచ్చిన దేవుడు సీఎం కేసీఆర్
- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ
- కేసీఆర్‌కు మద్దతుగా కొత్తపేట గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం
- వట్టిపల్లిలో జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం

జగదేవ్‌పూర్, నవంబర్ 6 : కొత్తపేట, ఇటిక్యాల గ్రామాల్లో దశాబ్దాలుగా ఉన్న భూసమస్యను పరిష్కరించి పట్టాలు అందించిన దేవుడు కేసీఆర్ అని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ అన్నారు. సోమవారం మండలంలోని వట్టిపల్లి, కొత్తపేట గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొత్తపేట సర్పంచ్ వెంకట్‌రామ్‌రెడ్డి, ఉపసర్పంచ్ మహేశ్ ఆధ్వర్యంలో గ్రామస్తులంతా కేసీఆర్ మద్దతుగా కారు గుర్తుకు ఓటేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేసి ఆ కాపీని ఎఫ్‌డీసీ చైర్మన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లు అని, 60 ఏండ్లలో జరగని అభివృద్ధి కేవలం తొమ్మిదేండ్లలో చేసి చూపించారని తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి కేసీఆర్‌కు ఓటేయాలని ప్రజలకు సూచించారు. గజ్వేల్ నుంచి కేసీఆర్ పోటీ చేయ డం మన అదృష్టమన్నారు. గ్రామగ్రామానికి డబు ల్ రోడ్లు, సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం, పల్లెప్రకృతి వనాలు ఇలా అన్ని రకాల వసతులను సీఎం కేసీఆర్ కల్పించారని తెలిపారు.

**లక్ష మెజార్టే లక్ష్యంగా పనిచేయాలి..**

సీఎం కేసీఆర్ గెలుపు ఏకపక్షమని, లక్ష ఓట్ల మెజార్టే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకం అందని కుటుంబం లేదన్నారు. గతంలో గ్రామాలు ఎలా ఉన్నాయో.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎలా ఉన్నాయో ప్రజలకు వివరించాలని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మి ఓటు వేస్తే కష్టాలు తప్పవన్నారు. ప్రజల నుంచి బీఆర్‌ఎస్‌కు విశేష స్పందన వస్తుంన్నదని, స్వచ్ఛందంగా ఇతర పార్టీ నుంచి ప్రజలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు.

**వట్టిపల్లిలో దివ్యాంగుల సంపూర్ణ మద్దతు..**

మండలంలోని పలు గ్రామాల్లోని దివ్యాంగులు కేసీఆర్‌కు సంపూర్ణ మద్దతు తెలుపతూ ప్రచారం నిర్వహించారు. ఇప్పటికే దివ్యాంగులకు రూ. 4 వేల పింఛన్ అందిస్తున్నారని, మూడోసారి బీఆర్‌ఎస్ అధికారంలో వస్తే రూ.6016 పింఛన్ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ బాలేశంగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నరేశ్, కొండపోచమ్మ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు ఎక్బాల్, ఎంపీటీసీ కవిత, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌గౌడ్, ఇటిక్యాల, కొత్తపేట సర్పంచులు చంద్రశేఖర్, వెంకట్‌రామ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కరుణాకర్, నాయకులు జశ్వంత్‌రెడ్డి, బాల్‌రెడ్డి, విజయ్‌కుమార్, మోహన్‌రెడ్డి, ఎల్లయ్య పాల్గొన్నారు.



కొండపాక : విశ్వనాథ్‌పల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి

## కేసీఆర్ పాలనలో గజ్వేల్ ప్రగతి బాట

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 6 : సీఎం కేసీఆర్ గజ్వేల్ నుంచి ప్రతినిధ్యం వహించిన తర్వాత గజ్వేల్ ప్రగతిబాటలో పయనిస్తున్నదని డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండపాక మండలంలోని విశ్వనాథ్‌పల్లి, రవీంద్ర నగర్, వెలికట్టే, ఆరెపల్లి గ్రామాల్లో భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్, రైతు బంధు సమితి మండల కో–ఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్యతో కలిసి సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలుపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆరేపల్లి మహాదేవ్‌గౌడ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షురాలు మాధురి, ఎంపీటీసీ ఫోరం మండలాధ్యక్షుడు సాయిబాబాగౌడ్, మాజీ ఎంపీపీ అనంతుల పద్మానరేందర్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు అంబటి బాలచందర్‌గౌడ్, దోమల కల్యాణ్ యాదవ్, సర్పంచ్ అమ్ముల రమేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న అమీర్

## సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

గజ్వేల్, నవంబర్ 6 : సీఎం కేసీఆర్‌తోనే గజ్వేల్ అభివృద్ధి సాధ్యమైందని, గతంలో ఎన్నడూలేని విధంగా గజ్వేల్ అభివృద్ధిలో దూసుకెళ్తున్నదని కేసీఆర్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు అమీర్ అన్నారు. సోమవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ విజన్ ఉన్న నాయకుడు కాబట్టి అభివృద్ధి సాధ్యమైందని, ఊహించని అభివృద్ధిని చూసే అవకాశం మనకు కలగడం అదృష్టమన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రతి నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రచారం చేపడుతున్నట్లు తెలిపారు. కేసీఆర్ విజయాన్ని ఎవరూ ఆపలేరని, హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశం, లకేశ్, జనార్దన్ పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ప్రతిపక్షాలకు చోటు లేదు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, ఎన్నికల ఇన్‌చార్జిలు

గజ్వేల్ అర్బన్, నవంబర్ 6 : సీఎం కేసీఆర్ గజ్వేల్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారని, ఇక్కడ ప్రతిపక్షాలకు చోటు లేదని గజ్వేల్ –ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, ఎన్నికల ఇన్‌చార్జిలు మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డి, మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రజ్ఞా గార్డెన్స్‌లో బీఆర్‌ఎస్ పట్టణ కార్యకర్తల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ అభివృద్ధిని ఎవరూ పట్టించుకోలేదన్నారు. కేవలం తొమ్మిదేండ్లలో గజ్వేల్‌ను అన్నిరంగాల్లో అద్భుతంగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దీన్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు నవాజ్‌మీరా, ప్రధాన కార్యదర్శి బొగ్గుల సురేశ్, హజ్ కమిటీ సభ్యుడు జాఫర్‌ఖాన్, ఆత్మకమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు మెట్టయ్య, లక్ష్మీకిషన్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, రహీం, బాలేశ్, చందు, రజిత, బాలమణీశ్రీనివాస్‌రెడ్డి, శ్యామలామల్లేశం, వరలక్ష్మీకనకయ్య, చందనారవీందర్, విద్యారాణీశ్రీధర్, భాగ్యలక్ష్మీదుర్గాప్రసాద్ అర్చనాశివ, యువజన నాయకులు ఎన్సీ సంతోష్, సీనియర్ నాయకులు నర్సింగరావు, మల్లేశం, ఆయా వార్డుల అధ్యక్షులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## లక్ష ఓట్ల మెజార్టే లక్ష్యంగా పనిచేస్తాం



మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదగిరి, ప్రజాప్రతినిధులు

గజ్వేల్ అర్బన్, నవంబర్ 6 : జలవనరులను అభివృద్ధి చేసి ముదిరాజ్‌లకు ఊరిలోనే ఉపాధి కల్పించిన సీఎం కేసీఆర్‌ను మూడోసారి లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా పనిచేస్తామని గజ్వేల్ నియోజకవర్గ ముదిరాజ్ ప్రజాప్రతినిధులు వెల్లడించారు. ఆదివారం రాత్రి వర్గల్ మండలం గౌరారం వద్ద ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ముదిరాజ్ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముదిరాజ్ ప్రజాప్రతినిధులు తాము ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అక్కడి నుండే మంత్రి హరీశ్‌రావుకు వీడియోకాల్ చేసి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మా ట్లాడుతూ ముదిరాజ్‌లు ఎవరి చెప్పుచేతల్లో పనిచేయరని, వారి కష్టసుఖాల్లో తాను భాగస్వామినవుతానని హామీ ఇచ్చారు. ఎల్లప్పుడూ ముదిరాజ్‌లను కడుపులో పెట్టి కాపాడుకుంటామన్నారు. మంత్రి భరోసా మేరకు ముదిరాజ్‌లంతా ఏకతాటిపై నిలిచి కేసీఆర్‌కు మద్దతు ప్రకటించారు. స మావేశంలో సర్పంచుల ఫోరం వర్గల్ మండల అధ్యక్షుడు సంతోషా వెంకటేశ్, ఎంపీటీసీలు స్వామి, హరిబాబు, ఆంజనేయులు, సర్పంచులు మల్లేశం, సత్యం, రాములు, నారాయణ, కనకయ్య, మల్లేశం, మహిపాల్, రవి, భిక్షపతి, నాగరాజు, గణేశ్, కనకయ్య రమేశ్, పోచయ్య, బాలేశ్, సత్యనారాయణ, రామచంద్రం, పోచయ్య నాయకులు పాల్గొన్నారు.

## అన్నివర్గాలకు సమన్యాయం కేసీఆర్‌తోనే సాధ్యం



శాకారంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు

వర్గల్, నవంబర్ 6 : అన్నివర్గాలకు సమన్యాయం చేయడం కేసీఆర్‌తోనే సాధ్యమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండంలోని శాకారం, సీతారాంపల్లి గ్రామాల్లో సర్పంచులు శ్యామలాప్రభాకర్, శ్రీనివాస్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ తరహా పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. అన్నివర్గాలను ఆదరించిన ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్ మాత్రమేనని చెప్పారు. కారు గుర్తుకే ఓటు వేసి కేసీఆర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నారెడ్డి మహిపాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు నాగరాజు, ఉపసర్పంచ్ భాస్కర్‌గౌడ్, మండల బీసీ సెల్ నాయకులు బాలమురళీగౌడ్, పడిగె రాజు, ఎంపీటీసీ జయమ్మభీంరెడ్డి, నెంటూర్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ గెలుపు ఖాయం

గజ్వేల్ అర్బన్, నవంబర్ 6 : గజ్వేల్ నుంచి సీఎం కేసీఆర్ గెలుపు ఎప్పుడో ఖాయమైందని, భారీ మెజార్టే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నామని ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు కొంటెమైన నర్సింహులు ముదిరాజ్, ఎంపీటీసీలు జ్యోతి స్వామి, ఆంజనేయులు అన్నారు. సోమవారం ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి గజ్వేల్ వైష్ణవి గార్డెన్స్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్‌తోనే గజ్వేల్ అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గత ప్రభుత్వాలు ముదిరాజ్‌లను ఏనాడూ పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత నియోజకవర్గంలోని అన్ని చెరువులు, కుంటలు నీటితో కళకళలాడుతున్నాయన్నారు. చెరువులు, కుంటల్లో మత్స్యసంపదను పెంచి ఉపాధి కల్పించారన్నారు. సమావేశంలో ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ భాస్కర్, యూత్ మండల అధ్యక్షుడు పురం అనిల్, మండల ప్రధాన కార్యదర్శి పోసాని రమేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ మంద ఆంజనేయులు, యూత్ ప్రధాన కార్యదర్శి మాద గారి చంద్రం, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు నర్సింహులు